www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 127 హైదరాబాద్ శనివారం 26-07-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## కాంగ్రెస్‌కు రఘునందన్ పాఠాలు అవసరం లేదు



**హైదరాబాద్ జూలై 25 (సిద్దిపేట పవర్):**

భాజపా అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బిల్లును ఆమోదించాలని కేంద్రం, భాజపా అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్‌రావు ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని ఆయన కోరుకుంటున్నారని మండిపడ్డారు.

“మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ. మరి మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయట్లేదు? మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో అన్ని అవకాశాలు కల్పించి తీరుతాం. బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బిల్లు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌కు రఘునందన్‌రావు పాఠాలు అవసరం లేదు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్. మీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదించుకుంటాం’’అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# ఏపీ జల దోపిడీ!..

- వచ్చినది వచ్చినట్లు కృష్ణా నీళ్లు దిగువకు మళ్లింపు
- ఇండెంట్, ఆర్డర్ లేకుండానే ఇష్టానుసారం తరలింపు
- ఒకవైపు శ్రీశైలం రిజర్వాయర్.. మరోవైపు తుంగభద్ర..
- ఇంకోవైపు నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా..
- సాగర్ నిండకముందే ఈ ఏడాది నీటి తరలింపు మొదలు
- పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, హంద్రీనీవా, కేసీసీ ద్వారా..
- నిరంతరాయంగా రాయలసీమకు తరలుతున్న జలాలు
- అధికారికంగా 23.. అనధికారికంగా 100 టీఎంసీలు
- కేఆర్ఎంబీ చోద్యం.. చేష్టలుడిగిన తెలంగాణ సర్కార్



## ‘నా భార్య ఫోన్‌ను సీఎం రేవంత్ ట్యాప్ చేశాడు’..

- రేవంత్ రెడ్డి తన భార్య ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపణ
- మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను ట్యాప్ చేశారన్న కౌశిక్ రెడ్డి
- రేవంత్ రెడ్డి ఎవరెవరితో తిరిగారో ఆ పేర్లు బయటపెడతానని హెచ్చరిక



## ప్రపంచం మెచ్చినా.. పాలకులు మెచ్చలే..!

- సౌకర్యాలకు నోచుకోని భూదాన్ పోచంపల్లి
- ప్రతిపాదనలకే పర్యాటకాభివృద్ధి
- నిరాశతో వెనుదిరుగుతున్న పర్యాటకులు



## మెట్రోపై రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన లేదు..

- హైదరాబాద్ మెట్రో ఫేస్ 2 గురించి సీఎం అబద్ధాలు చెబుతున్నారు..
- మెట్రోపై సీఎంకి అవగాహన లేదు..
- మెట్రో గురించి ప్రభుత్వం మరింత సమాచారం ఇవ్వాలి..
- బండి సంజయ్ ఈటల రాజేందర్ విషయంలో అధిష్టానందే తుది నిర్ణయం: కిషన్ రెడ్డి



## అదే జరిగితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- జీవో నెంబర్ 49ని తీసుకు వస్తే ఊరుకునేది లేదన్న ఖానాపూర్ ఎమ్మెల్యే
- కవ్వాల్ టైగర్ జోన్‌లో రాకపోకలు నిలిపివేస్తే తరిమికొడతామన్న ఎమ్మెల్యే
- పోడు రైతులు, అటవీ బిడ్డలపై ఆంక్షలు పెడితే సహించేది లేదన్న వెడ్మ బొజ్జు




## ఆ లోహ విహంగం ఎగిరేదెన్నడో!!

- పునరుద్ధరణకు నోచుకోని హైదరాబాద్ టు చికాగో ఫ్లైట్
- నగరం నుంచి అమెరికాకు ఏటా 10 లక్షల మంది ప్రయాణం
- డైరెక్ట్ ఫ్లైట్స్ లేకపోవడంతో ఇబ్బందులు కనెక్టింగ్ ఫ్లైట్ల కోసం

**గంటల తరబడి పడిగాపులు**



## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు షురూ..




- స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న రాష్ట్ర ఎన్నికల సంఘం
- ఎన్నికల సామగ్రి, సిబ్బంది వివరాల సేకరణకు కలెక్టర్లకు ఆదేశాలు
- ఓటర్ల జాబితా, విడతల వారీ ప్రణాళిక సిద్ధం
- సెప్టెంబరు 30లోపు ఎన్నికలు పూర్తి చేయాలనే ఎస్ఈసీ లక్ష్యం

## సోనియా గాంధీ రాసిన లేఖ నాకు ఆస్కార్ లాంటిది

- కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అనవచ్చన్న సీఎం
- రాహుల్ గాంధీ ఆత్మతో నా ఆత్మ కలిసినందునే ముఖ్యమంత్రిని అయ్యానని వ్యాఖ్య
- కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ సాగుతోందన్న ముఖ్యమంత్రి



## రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు భాస్కర్ అవార్డు ఇవ్వాలి..!


- రాహుల్ గాంధీ తల్లితండ్రులది వేర్వేరు మతాలు.. ఆయనది ఏ కులం..
- బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరు: రామచందర్ రావు



## సీఎంలో అపరిచితుడు ఉన్నాడు..

- కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మగర్జన సభ..
- రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు..
- సీఎంలో అపరిచితుడు ఉన్నాడు.. కేటీఆర్ ఘాటు విమర్శలు






## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు షురూ..

- **స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న రాష్ట్ర ఎన్నికల సంఘం**
- **ఎన్నికల సామగ్రి, సిబ్బంది వివరాల సేకరణకు కలెక్టర్లకు ఆదేశాలు**
- **ఓటర్ల జాబితా, విడతల వారీ ప్రణాళిక సిద్ధం**
- **సెప్టెంబరు 30లోపు ఎన్నికలు పూర్తి చేయాలనే ఎస్ఈసీ లక్ష్యం**

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లా స్థాయిలో సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది వివరాలు, మరియు ఇతర సామగ్రికి సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత నమూనాలో పంపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు సూచించింది. ఇది ఎన్నికల సజావుగా నిర్వహణకు అవసరమైన వనరుల లభ్యతను అంచనా వేయడానికి సహాయపడుతుంది.

అదేవిధంగా, ఆయా జిల్లాల్లో ఎన్నికలను ఎన్ని విడతల్లో నిర్వహించాల్సి ఉంటుంది అనే అంశంపై స్పష్టమైన ప్రణాళికలను రూపొందించాలని ఎస్ఈసీ ఆదేశించింది. ఓటర్ల జాబితా తయారీ వంటి ప్రాథమిక అంశాలపై కూడా వివరాలు అందించాలని కలెక్టర్లను కోరింది. ఇది ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేయడానికి దోహదపడుతుంది.

సెప్టెంబరు 30 నాటికి స్థానిక ఎన్నికలను పూర్తి చేయాలనే హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని నిర్దేశించింది. హైకోర్టు ఆదేశాలను కచ్చితంగా పాటించి, నిర్ణీత గడువులోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ఆదేశాలతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం కానుంది, మరియు జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను ప్రారంభించనున్నాయి.

## 'నా భార్య ఫోన్ ను సీఎం రేవంత్ ట్యాప్ చేశాడు'..

- **రేవంత్ రెడ్డి తన భార్య ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపణ**
- **మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను ట్యాప్ చేశారన్న కౌశిక్ రెడ్డి**
- **రేవంత్ రెడ్డి ఎవరెవరితో తిరిగారో ఆ పేర్లు బయటపెడతానని హెచ్చరిక**

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి చివరకు తన భార్య ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. భార్యాభర్తల ఫోన్లను ట్యాప్ చేయించి వింటున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.

ఫోన్ ట్యాపింగ్ సాధారణమేనని ఇటీవల ఢిల్లీలో రేవంత్ రెడ్డి అన్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌ను సహజమని చెప్పిన ముఖ్యమంత్రిపై ఈడీ, సీబీఐ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతో పాటు సొంత మంత్రుల ఫోన్‌లను కూడా ఆయన ట్యాప్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఇదే సమయంలో ఆయన ముఖ్యమంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తమపై ఇలాగే నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఆయన ఎవరెవరితో తిరిగారో ఆ పదహారు మంది పేర్లు బయటపెడతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్, ఢిల్లీ, దుబాయ్‌లలో ఎక్కడెక్కడ ఉన్నావో అందరికీ తెలుసునని ఘాటుగా విమర్శించారు. చివరకు మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు.



## సీఎంలో అపరిచితుడు ఉన్నాడు..

- **కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆర్మగర్జన సభ..**
- **రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు..**
- **సీఎంలో అపరిచితుడు ఉన్నాడు.. కేటీఆర్ ఘాటు విమర్శలు**

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎంలో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడు అని చెప్పుకొచ్చాడు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడు అని మండిపడ్డారు.

ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు.

ఇక, కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఏపీ జల దోపిడీ!..

- **వచ్చినవి వచ్చినట్టు కృష్ణా నీళ్లు దిగువకు మళ్లింపు**
- **ఇండెంట్, ఆర్డర్ లేకుండానే ఇష్టానుసారం తరలింపు**
- **ఒకవైపు శ్రీశైలం రిజర్వాయర్.. మరోవైపు తుంగభద్ర..**
- **ఇంకోవైపు నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా..**
- **సాగర్ నిండకముందే ఈ ఏడాది నీటి తరలింపు మొదలు**
- **పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, హంద్రీనీవా, కేసీసీ ద్వారా.. నిరంతరాయంగా రాయలసీమకు తరలుతున్న జలాలు**
- **అధికారికంగా 23.. అనధికారికంగా 100 టీఎంసీలు**
- **కేఆర్ఎంబీ చోద్యం.. చేష్టలుడిగిన తెలంగాణ సర్కార్**

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

తెలంగాణకు ఏపీ మరోసారి దగాచేస్తున్నది. మన నీటిహక్కులకు గండికొడుతూ కృష్ణా జలాలను బాబు సర్కారు యథేచ్ఛగా మళ్లించుకుపోతున్నది. ఈ ఏడాది జూన్ మొదటివారం నుంచే కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికీ, లక్షల క్యూసెక్కుల్లో వరద కొనసాగుతుండగా, వచ్చిన వరదను వచ్చినట్టుగా రాయలసీమకు తరలిస్తున్నది. జూరాల వైపు నుంచి 275 టీఎంసీలు, తుంగభద్ర నుంచి 65 టీఎంసీలు పోయినాక కూడా శ్రీశైలం నుంచి పూర్తిస్థాయిలో వదిలితే నాగార్జునసాగర్ ఎప్పుడో నిండిపోవాలి. కానీ, ఏపీ వైపు ఉన్న పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, హంద్రీనీవాతోపాటు సుంకేసుల జలాశయం నుంచి కేసీ కెనాల్ ద్వారా మొత్తంగా సుమారు 100 టీఎంసీల నీటిని తరలించుకుపోయినట్టు అనధికారిక సమాచారం.

శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్ ఆధారంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ ద్వారా 44,000 క్యూసెకులు తరలించుకునే సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 40వేల క్యూసెక్కులను తరలిస్తున్నారు. ఇక కర్నూలు జిల్లా ముచ్చుమర్రి వద్ద ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిర్మించారు. శ్రీశైలం జలాశయంలోని 798 అడుగుల నీటిని పంపింగ్ చేయడానికి ఈ పథకాన్ని ప్రతిపాదించారు. కేసీకెనాల్ కింద 49,440 ఎకరాల ఆయకట్టు అవసరాలను తీర్చడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు రాయలసీమ ప్రాంతంలో పొడవైన కాలువ. శ్రీశైలం జలాశయం నుంచి వరద నీటిని మళ్లించి, సాగునీరు, తాగునీటిని అందించడానికి ఈ ప్రాజెక్టును రూపొందించారు. కాలువ మొదటి దశ మల్యాల వద్ద మొదలై, రాయలసీమలోని నాలుగు జిల్లాల్లోనూ పారుతుంది. ప్రస్తుతం రెండు నదుల నుంచి ఆయా కాలువలకు నీటిని మళ్లిస్తున్నారు.

**మన ప్రాజెక్టులు వెలవెల**

కృష్ణా, తుంగభద్ర నదులకు ఈ ఏడాది మే చివరి వారంలో వరద ప్రవాహం మొదలైంది. ఏపీ వైపు తుంగభద్ర, కృష్ణా నదులపై భారీ ఎత్తిపోతల పథకాలు ఉన్నప్పటికీ, తెలంగాణ వైపు మాత్రం ఉమ్మడి పాలమూరు జిల్లాలో తుంగభద్రపై ఒకటి, జూరాల నుంచి శ్రీశైలం వైపు మరొకటి ఉన్నాయి. తుంగభద్రపై కర్ణాటక ప్రాంతంలో ఆర్డీఎస్ ఆనకట్ట నిర్మించారు. కర్ణాటక నుంచి మొదలయ్యే ఈ కాలువ పొడవు 143 కిలోమీటర్లు. అలంపూర్ నియోజకవర్గంలో ఈ కాలువ 60 కిలోమీటర్ల పొడవున ఉంటుంది.

రోజుకు తుంగభద్ర నుంచి 600 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సాగు, తాగునీటి కోసం ఉద్దేశించినది. అయితే, వరద సమయాల్లో కేవలం 1,500 క్యూసెక్కుల నీటిని వదులుతారు. ఏడాది 40 రోజుల వరకు నీటిని విడుదల చేయకుండా నిలిపివేయడంతో విమర్శలొచ్చాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరికల నేపథ్యంలో జూలై 8న నీళ్లు విడుదల చేశారు. ఇప్పటివరకు మూడు టీఎంసీల నీటిని మాత్రమే ఈ ఎత్తిపోతల నుంచి వినియోగించుకోగలిగాం. దాని సామర్థ్యం రోజుకు 1,500 క్యూసెకులు.

**నీటి లెక్కలు తేల్చేవారేరీ?**

వాస్తవానికి, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ వద్ద నీటి విడుదల గణాంకాల నమోదుకు టెలీమెట్రీల వ్యవస్థను మొదటి దశలో 2018లోనే ఏర్పాటుచేశారు. అయితే, ఈ వ్యవస్థ ఏమాత్రం సవ్యంగా లేదని కేఆర్ఎంబీ ఏర్పాటుచేసిన కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. పోతిరెడ్డిపాడు దిగువన 600వ మీటర్ వద్ద ఏర్పాటుచేయాల్సిన టెలిమెట్రీలను ఏకంగా 12.26 కిలోమీటర్ వద్దకు మార్చారని, ఆ పాయింట్ సరికాదని, అక్కడ అమర్చిన నాన్ కాంటాక్ట్ రాడార్ వెలాసిటీ సెన్సార్ కూడా అంత అనువైనది కాదని స్పష్టంచేసింది. నాగార్జునసాగర్, శ్రీశైలం వద్ద తప్ప మిగిలిన ఎక్కడా టెలీమెట్రీలు కచ్చితమైన నీటిప్రవాహ సామర్థ్యాన్ని సూచించడం లేదని తెలిపింది. అనువైన ప్రాంతాల్లో, అనువైన సెన్సార్లను ఏర్పాటుచేయాలని సిఫారసు చేసింది. దీంతో టెలీమెట్రీలు అందుబాటులోకి వచ్చే వరకూ ఇరు రాష్ట్రాల అధికారుల ఆధ్వర్యంలోని జాయింట్ ఇన్‌స్పెక్షన్ టీమ్‌లు లెక్కగట్టిన నీటి గణాంకాలనే అధికారికంగా పరిగణనలోకి తీసుకోవాలని అప్పుడే నిర్ణయించారు.

నాటినుంచీ జాయింట్ ఇన్‌స్పెక్షన్ టీమ్ అందజేస్తున్న గణాంకాలను ఎప్పటికప్పుడు కేఆర్ఎంబీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తూ వస్తున్నది. అయితే, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో టీడీపీ సరారు వచ్చాక మాన్యువల్‌గా కూడా గణాంకాలను తీసుకోవడం లేదని, ఏపీ ఇచ్చిన లెక్కలనే బోర్డు నమోదుచేస్తున్నదని అధికారులు చెప్తున్నారు. జూరాల నుంచి శ్రీశైలం వైపు వస్తున్న వరదను ఏపీ తరలించకొనిపోతున్నా ఆ లెకలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, శ్రీశైలం నీటిపారుదల అధికారులు పరిగణనలోకి తీసుకోవడం లేదని అంటున్నారు.

**ఇండెంట్, ఆర్డర్ లేకుండానే తరలింపు**

ఇండెంట్లు లేవు. త్రిసభ్య కమిటీ చర్చల్లేవ్. నీటి విడుదల ఆర్డర్లు లేవు. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యథేచ్ఛగా కృష్ణా జలాల తరలింపును అప్పుడే ప్రారంభించింది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ నుంచి 23 టీఎంసీలను మళ్లించగా, తాజాగా నాగార్జునసాగర్ కుడికాలువ నుంచి జలాల మళ్లింపునకు పూనుకున్నది. ఏపీని నిలువరించాలంటూ తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు, నీటి మళ్లింపును ఆపాలంటూ ఏపీ సర్కారుకు కేఆర్ఎంబీ లేఖలు రాసి చేతులు దులుపుకున్నాయి తప్ప తీసుకున్న చర్యలు శూన్యం. వాస్తవానికి, ప్రతి నీటి సంవత్సరం అంటే జూన్ 1 నుంచి మే 31 వరకు ఉమ్మడి రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఏ రాష్ట్రం ఏ మేరకు వినియోగించుకోవాలనేది త్రిసభ్య కమిటీ నిర్ణయిస్తుంది.

బోర్డు సభ్య కార్యదర్శి, ఇరు రాష్ట్రాల ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్)లతో కూడిన ఈ కమిటీ ప్రతి ఏటా సీజన్లవారీగా ఎప్పటికప్పుడు సమావేశాలను ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రాల డిమాండ్లను, అందుబాటులో ఉన్న నీటినిల్వలను పరిగణనలోకి తీసుకొని ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలను కేటాయించాల్సి ఉంటుంది. ఆ మేరకు ప్రాజెక్టుల ఔట్‌లెట్ల నుంచి నిర్ణీత సమయంలో నీటిని విడుదల చేస్తూ బోర్డు ఆర్డర్ జారీ చేస్తుంది. కానీ, ఈ ఏడాది నీటి సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదు. ఇరు రాష్ట్రాలూ నీటి ఇండెంట్లను బోర్డుకు సమర్పించలేదు. కానీ, ఏపీ ప్రభుత్వం మాత్రం అప్పుడే శ్రీశైలం నుంచి కృష్ణా జలాల మళ్లింపునకు పూనుకున్నది.

**చోద్యం చూస్తున్న బోర్డు**

ఇండెంట్ లేకుండా, నీటి విడుదల ఉత్తర్వులు లేకుండా ఏపీ జలాల మళ్లింపు చేపట్టినా కేఆర్ఎంబీ చోద్యం చూస్తున్నది. 20 రోజులుగా ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నది. ఏపీ జలాల మళ్లింపుపై తాజాగా తెలంగాణ ప్రభుత్వం బోర్డుకు ఫిర్యాదు చేసింది. ఏపీని నిలువరించాలని కోరుతూ లేఖ రాసింది. దీనిపై స్పందించిన బోర్డు.. తెలంగాణ రాసిన లేఖను ఉటంకిస్తూ నీటి మళ్లింపును నిలిపేయాలని మొక్కుబడిగా ఏపీకి లేఖ రాసింది. అంతేతప్ప, నీటి మళ్లింపును నిలువరించే దిశగా బోర్డు ఎలాంటి చర్యలకూ పూనుకోలేదు. గత సంవత్సరం సైతం ఇలాగే వ్యవహరించింది. గత నీటి సంవత్సరంలో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క పోతిరెడ్డిపాడు ద్వారానే ఎనిమిది నెలల కాలంలోనే ఏపీ 240 టీఎంసీలకుపైగా జలాలను పెన్నా బేసిన్‌కు మళ్లించింది. దిగువన నాగార్జున్‌సాగర్ వద్ద కుడికాలువ, పంప్‌హౌజ్ ద్వారా కూడా కృష్ణా జలాలను ఏపీ నిరంతరాయంగా తరలిస్తూనే ఉన్నది. మొత్తంగా 650 టీఎంసీలకుపైగా జలాలను ఏపీ తరలించినట్టు అధికారిక గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. మళ్లిస్తున్న జలాలకు సంబంధించిన లెక్కలనూ కచ్చితంగా వెల్లడించని దుస్థితి నెలకొన్నది.



**బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ నిండకుండానే..**

శ్రీశైలం రిజర్వాయర్ ఫోర్‌షోర్ నుంచి ఏపీకి చెందిన పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ (పీఆర్పీ), తెలుగుగంగా ప్రాజెక్టు (టీజీపీ), ఎస్ఆర్‌బీసీ (శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్), మల్యాల, ముచ్చుమర్రి లిఫ్ట్‌లు ఉన్నాయి. వీటిలో టీజీపీకి 15 టీఎంసీలు, ఎస్ఆర్‌బీసీకి 19 టీఎంసీలు మొత్తంగా 34 టీఎంసీలు మాత్రమే నీటి కేటాయింపులు ఉన్నాయి. వాటిని కూడా ఏకకాంలో కాకుండా నిర్ణీత కాలంలో, నిర్దేశిత పరిమాణంలో మాత్రమే పీఆర్పీ నుంచి తరలించాల్సి ఉన్నది. ఇవికాకుండా, మిగతా ఔట్‌లెట్లన్నీ వరద జలాలపై ఆధారపడి నిర్మించినవే. అంటే బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ నిండిన తరువాత, దిగువకు సముద్రంలోకి నీటిని విడుదలచేస్తున్న సమయంలో ఆయా ఔట్‌లెట్ల ద్వారా ఏపీ జలాలను మళ్లించుకోవాల్సి ఉంటుంది. కానీ, ఏపీ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది.

ఇప్పటికీ నాగార్జునసాగర్, దాని దిగువన పులిచింతల ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యానికి చేరుకోలేదు. రెండింటిలో కలిపి ఇంకా 75 టీఎంసీల లోటు ఉన్నది. అయినప్పటికీ, ఏపీ మాత్రం జూలై 6 నుంచే పీఆర్పీ నుంచి జలాల మళ్లింపును చేపట్టింది. గడచిన 20 రోజుల్లో 23 టీఎంసీలను మళ్లించింది. అంతేకాకుండా, మల్యాల లిఫ్ట్ ద్వారా హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్)కి నీళ్ల మళ్లింపును ప్రారంభించింది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచే కాకుండా ఇప్పుడు నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా కూడా కృష్ణా జలాలను తరలింపును ప్రారంభించింది.

## రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు భాస్కర్ అవార్డు ఇవ్వాలి..



- **రాహుల్ గాంధీ తల్లితండ్రులది వేర్వేరు మతాలు.. ఆయనది ఏ కులం..**
- **బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరు: రామచందర్ రావు**

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

మీడియాతో చిట్ చాట్ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ సెటైర్లు వేశారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందిన వారు, ఆయన కులం ఏంటి?" అని ప్రశ్నించారు. అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రాని వారు తక్కువ కాదని వెల్లడించారు. వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీని ప్రకటిస్తుంది.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు.

ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇచ్చిన సూచనల మేరకు పార్టీ నేతలు ఎక్కువ టూర్లు చేయాలని, కార్యకర్తల్ని కలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత సమస్యలు కుటుంబ సమస్యల వంటివే, వాటిని బయటకు తీసుకురావద్దు అన్నారు. అలాగే, దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు.

## అదే జరిగితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- **జీవో నెంబర్ 49ని తీసుకు వస్తే ఊరుకునేది లేదన్న ఖానాపూర్ ఎమ్మెల్యే**
- **కవ్వాల్ టైగర్ జోన్‌లో రాకపోకలు నిలిపివేస్తే తరిమికొడతామన్న ఎమ్మెల్యే**
- **పోడు రైతులు, అటవీ బిడ్డలపై ఆంక్షలు పెడితే సహించేది లేదన్న వెడ్మ బొజ్జు**

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

జీవో నెంబర్ 49ని తిరిగి తీసుకువస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

కవ్వాల్ టైగర్ జోన్‌లో రాకపోకలు నిలిపివేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తరిమి తరిమి కొడతామని అధికారులను హెచ్చరించారు. పోడు రైతులు, అటవీ బిడ్డలపై ఆంక్షలు పెడితే సహించేది లేదని అన్నారు. పద్ధతి మార్చుకోవాలని ఇప్పటికే పలు మార్లు అటవీ శాఖ అధికారులను హెచ్చరించామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు రేషన్ కార్డులను ఇస్తోందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక విషయంలో ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు.



# మెట్రోపై రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన లేదు..

- హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి సీఎం అబద్ధాలు చెబుతున్నారు..
- మెట్రోపై సీఎంకి అవగాహన లేదు.. మెట్రో గురించి ప్రభుత్వం మరింత సమాచారం ఇవ్వాలి..
- బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో అధిష్టానందే తుది నిర్ణయం: కిషన్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ మెట్రో ఫేస్ 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటుందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటుకు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.

ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్ ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది అని కిషన్ రెడ్డి తెలిపారు.



# ఆ లోహ విహంగం ఎగిరేదెన్నడో!!

- పునరుద్ధరణకు నోచుకోని హైదరాబాద్ టు చికాగో ఫ్లైట్
- నగరం నుంచి అమెరికాకు ఏటా 10 లక్షల మంది ప్రయాణం
- డైరెక్ట్ ఫ్లైట్స్ లేకపోవడంతో ఇబ్బందులు కనెక్టింగ్ ఫ్లైట్ల కోసం
- గంటల తరబడి పడిగాపులు

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ టు చికాగో ఎయిర్ ఇండియా విమానం. కేవలం పదహారున్నర గంటల్లో చేరుకొనే సదుపాయం. యూఎస్‌లోని అత్యధిక రద్దీ ఉన్న విమానాశ్రయాల్లో ఒకటైన చికాగోకు హైదరాబాద్ నుంచి నేరుగా బయలుదేరే సదుపాయం ఉండడంతో ప్రయాణికులకు గొప్ప ఊరటనిచ్చింది. కనెక్టింగ్ ఫ్లైట్ ల కోసం పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండానే గమ్యస్థానానికి చేరుకొనే అవకాశం కల్పించింది. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి యూఎస్‌కు వెళ్లే విద్యార్థులు, వ్యాపారులు, బంధుమిత్రులు చికాగో ఫ్లైట్ పైనే ఆధారపడి రాకపోకలు సాగించారు.

రెండు ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాల మధ్య 2021లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విమాన సర్వసు అనతి కాలంలోనే ఆగిపోయింది. కోవిడ్ కారణంగా పలు విమాన సర్వసులను నిలిపివేశారు. అందులో భాగంగా హైదరాబాద్ - చికాగో సర్వసుకు సైతం బ్రేకులు పడ్డాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ సర్వసును పునరుద్ధరించలేదు. హైదరాబాద్ - చికాగో విమానాన్ని పునరుద్ధరించడంతో పాటు కొత్తగా మరిన్ని నగరాలకు అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. కానీ ఆ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదు. తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మాత్రం 24 గంటలకు పైగా ప్రయాణం చేసి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తోంది.

**30 శాతానికి పైగా పెరిగిన రద్దీ..**

హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతి రోజు సుమారు 15 వేల మంది వివిధ దేశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. వీరి లో యూఎస్‌కు రాకపోకలు సాగించేవారి సంఖ్యే అధికం. మిగతా ప్రయాణికులు ఎక్కువగా దుబాయ్, యూరప్, సింగపూర్, బ్యాంకాక్, మలేసియా, శ్రీలంక, మాల్దీవులు తదితర దేశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి యూఎస్‌కు రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికుల సంఖ్య ఏటా పెరుగుతోంది. లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగార్థులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పర్యాటకులు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు.

2020లో హైదరాబాద్ నుంచి అమెరికాకు సుమారు 8.5 లక్షల మంది ప్రయాణం చేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 10 లక్షలు దాటింది. ఈ ఐదారేళ్లలో ప్రయాణికుల రద్దీ సుమారు 30 శాతం పెరిగినట్లు అంచనా. కానీ ప్రయాణికుల డిమాండ్, రద్దీ మేరకు నేరుగా బయలుదేరేందుకు విమాన సరీ్వసులు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం పలు ఎయిర్‌లైన్స్‌కు చెందిన 25 విమానాలు కనెక్టింగ్ సదుపాయాన్ని అందజేస్తున్నాయి. లుఫ్తాన్సా,



పసిఫిక్ క్యాథీ, ఎమిరేట్స్, ఎత్తెహాద్, ఖతార్, తదితర ఎయిర్‌లైన్‌కు చెందిన విమానాలు ఢిల్లీ, ముంబయి, దుబాయ్, దోహా, ఫ్రాంక్‌ఫర్ట్, లండన్ తదితర ఎయిర్‌పోర్టుల నుంచి సరీ్వసులను అందజేస్తున్నాయి.

**24 గంటలకు పైగా పడిగాపులే....**

హైదరాబాద్ నుంచి దుబాయ్, దోహాల మీదుగా బయలుదేరే ప్రయాణికులు కనెక్టింగ్ ఫ్లైట్ ల కోసం గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. 'హైదరాబాద్ నుంచి డల్లాస్‌కు చేరుకోవడానికి 24 గంటల కంటే ఎక్కువ సమయం ప్రయాణంలోనే గడిచిపోతోంది. ట్రాన్సిట్ ఎయిర్‌పోర్టుల్లోనే ఎదురుచూడాల్సి వస్తోంది' అని హిమాయత్‌నగర్‌కు చెందిన ట్రావెల్స్ ఏజెన్సీ ప్రతినిధి ఒకరు తెలిపారు. డైరెక్ట్ ఫ్లైట్ సదుపాయం ఉంటే 12 నుంచి 17 గంటల వ్యవధిలోనే చేరుకోవచ్చని చెప్పారు. హైదరాబాద్ నుంచి 75 శాతం మంది ప్రయాణికులు డల్లాస్, న్యూయార్క్, చికాగో, అట్లాంటా, బోస్టన్, లాస్‌ఏంజిల్స్, శాన్‌ఫ్రాన్సిస్కో తదితర నగరాలకు ప్రయాణం చేస్తున్నట్లు అమీర్‌పేట్‌కు చెందిన ఓ ట్రావెల్స్ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

**రోజుకు 5 విమానాల డిమాండ్..**

రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారుల అంచనాల మేరకు ప్రతి రోజు 1462 మంది యూఎస్‌కు ప్రయాణం చేస్తున్నారు. అంటే కనీసం 5 విమానాల ఆక్యుపెన్సీకి తగినట్లుగా ప్రయాణికుల డిమాండ్ ఉంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నుంచి ఆగస్టు వరకు ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవర్గాలకు చెందిన వాళ్లు ఎక్కువగా ఉంటారు. వారానికి కనీసం 3 డైరెక్ట్ ఫ్లైట్ లు అందుబాటులో ఉన్నా ప్రయాణికులకు ఎంతో సదుపాయంగా ఉంటుంది.

# ప్రపంచం మెచ్చినా.. పాలకులు మెచ్చలే..!

- సౌకర్యాలకు నోచుకోని భూదాన్ పోచంపల్లి
- ప్రతిపాదనలకే పర్యాటకాభివృద్ధి
- నిరాశతో వెనుదిరుగుతున్న పర్యాటకులు

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**

భూదాన్‌పోచంపల్లిని ప్రపంచం మెచ్చినా మన పాలకులు మాత్రం మెచ్చలేదు. యునెస్కో అనుబంధ ప్రపంచ పర్యాటక సంస్థ.. పోచంపల్లికి ఉత్తమ టూరిజం విలేజ్ అవార్డు అందజేసింది. కానీ ప్రభుత్వాలు మాత్రం ఇక్కడ టూరిజం అభివృద్ధికి తీసుకొన్న చర్యలు శూన్యం. రూరల్ టూరిజం కేంద్రంగా పోచంపల్లి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. ఈ సంవత్సరం మే 15న.. భూదాన్‌పోచంపల్లిలో 25 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారుల బృందం పర్యటించింది. స్థానిక టూరిజం పార్కులో చేనేత ఇక్కత్ వస్త్రాలతో మోడల్స్‌తో ర్యాంప్‌వాక్ నిర్వహించారు.

మిస్ వరల్డ్ పోటీదారుల రాకతో.. పోచంపల్లి ఇక్కత్‌కు మరింత గుర్తింపు వచ్చి కార్మికుల ఉపాధి మెరుగవుతుందని భావించారు. ప్రచార ఆర్భాటాలే తప్ప, కార్మికుల ఉపాధి ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. మార్కెట్ మందగించి వస్త్రాలను కొనుగోలు చేసేవారు లేక మాస్టర్‌వీవర్స్, ఇక్కత్ వస్త్ర వ్యాపారులు దివాలా తీస్తున్నారు. రూ.కోట్ల విలువైన వస్త్రాల నిల్వలు పేరుకుపోతున్నాయి. సహకార సంఘాల నుంచి టెస్కో అరకొర వస్త్రాలను కొనుగోలు చేస్తుండగా, సహకారేతర రంగాల్లోని వ్యాపారులు గిరాకీ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

**పేరుకే పర్యాటకం..**

2007లో పోచంపల్లి చెరువు సమీపంలో గ్రామీణ పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కానీ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు రెస్టారెంట్, సరైన వసతి సౌకర్యాలు కల్పించలేదు. దాంతో పోచంపల్లికి వచ్చే పర్యాటకుల సంఖ్య క్రమంగా తగ్గింది. గత ప్రభుత్వ హయాంలో పోచంపల్లిని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా.. మినీట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది, చెరువులో బోటింగ్, చెరువు మధ్యలో ప్రథమ భూదాత వెదిరె రాంచంద్రారెడ్డి, భూదానోద్యమ పిత ఆచార్య వినోబాభావే విగ్రహాలను ఏర్పాటు చేసి లేజర్ షో నిర్వహణకు ప్రణాళికలు రూపొందించారు. రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి వయా పోచంపల్లి మీదుగా యాదగిరిగుట్ట వరకు టూరిజం బస్సులను నడపడం ద్వారా.. పోచంపల్లి పర్యాటకానికి కొత్త ఊపు తీసుకురావాలని భావించినా కార్యరూపం దాల్చలేదు.

**75 దేశాలతో పోటీపడి..**

భూదానోద్యమంతో చరిత్ర పుటల్లోకి ఎక్కి, ఇక్కత్ వస్త్రాల తయారీ ద్వారా అంతర్జాతీయ గుర్తింపు పొందిన భూదాన్‌పోచంపల్లికి 2021లో ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రపంచ పర్యాటక సంస్థ (యూఎన్‌డబ్ల్యూటీవో) బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు అందజేసింది. ప్రపంచ వ్యాప్తంగా 75 దేశాల నుంచి 170 ప్రతిపాదనలు వచ్చాయి. గ్రామీణ టూరిజం, అక్కడి ప్రజల జీవన శైలి, సంస్కృతి సంప్రదాయాలను వినూత్న పద్ధతిలో ప్రపంచానికి తెలియజేసినందుకు.. మన దేశంలో తెలంగాణ నుంచి పోచంపల్లికి బెస్ట్ టూరిజం విలేజ్‌గా అరుదైన గౌరవం లభించింది.

డిసెంబర్ 2, 2021లో స్పెయిన్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ 24వ జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారత్ తరపున.. స్పెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం రెండో కార్యదర్శి సుమన్‌శేఖర్ అవార్డును స్వీకరించారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన పోచంపల్లిని తిలకించేందుకు వచ్చే దేశ, విదేశీ పర్యాటకులు చూడదగ్గ ప్రదేశాల్లేక నిరుత్సాహంతో వెనుదిరిగి పోతున్నారు. ప్రభుత్వాలు పర్యాటక కేంద్రంలో కనీస మౌలిక వసతులు కల్పించలేదు.

## పర్యాటకాభివృద్ధి చేయాలి

జాతీయ రహదారులు, ముఖ్య ప్రదేశాలలో పోచంపల్లి ప్రాధాన్యాన్ని తెలిపే హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలి. పోచంపల్లిలో చెరువుకట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలి. పర్యాటకులను ఆకర్షించేలా జాతీయ రహదారి నుంచి పోచంపల్లి పట్టణం వరకు రోడ్డు వెంట చేనేత ప్రాధాన్యం తెలిపే స్వాగత ద్వారాలను ఏర్పాటు చేయాలి. పోచంపల్లి టూరిజం పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దాలి.

**– వేముల సుమన్, భూదాన్ పోచంపల్లి**





# నానో యూరియా పై అవగహన సదస్సు

**నంగునూరు జూలై 25(సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలంలో వెంకటాపూర్, పాలమాకుల, నర్మెట్ట, నంగునూర్, అంక్షాపూర్, గట్లమల్యాల రైతు వేదికలో నానో యూరియా గురించి రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా అదికారులు మాట్లాడుతూ నానో యూరియా 2వ మరియు 3వ దఫలలో వేసే పై పాటు యూరియా ను భర్తీ చేయగల సామర్థ్యం కలిగి ఉంది. నాటు వేసిన తర్వాత 20 నుండి 25 రోజులకు ఒకసారి మరియు 45 నుండి 50 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలి అని ఒక 500 ఏంఎల్ నానో యూరియా ఒక బస్తా యూరియా కి సమానం ఇందులో 4శాతం నత్రజని ఉంటుంది, దీని యొక్క వినియోగ సామర్థ్యం 85శాతం కంటే ఎక్కువ, ఇది సాధారణ యూరియా తో పోలిస్తే రెండింతలు వినియోగ సామర్థ్యం కలిగి ఉంది. తక్కువ పరిమాణం, తక్కువ ఖర్చు కలిగి ఉత్పతి మరియు ఆదాయాన్ని పెంచుతుంది. నెల, గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. నిల్వ చేసుకోవడం సులభంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఇఫ్కో జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు, మండల వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రేమ్ సాగర్,సాయి వర్మ, చైతన్య, శిరీష, ప్రవళిక, పవన్, రమ్య, బాబురాజు, మరియు రైతులు పాల్గొన్నారు




# ఆయిల్ ఫామ్ హార్వెస్టింగ్ అవగాహన సదస్సు

**నంగునూరు జూలై 25 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలంలోని అప్పలాయ చెరువు గ్రామంలో శుక్రవారం రోజు జిన్న సతీష్‌రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో హార్వెస్టింగ్ మెలుకువలు, తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నంగునూరు మండలం ఫీల్డ్ ఆఫీసర్ నితీష్ కుమార్, మానిటరింగ్ ఆఫీసర్ రాములు హార్వెస్టింగ్ నిపుణులు, రైతులు పాల్గొనడం జరిగింది




## సోనియా గాంధీ రాసిన లేఖ

# నాకు ఆస్కార్ లాంటిది

- కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అనవచ్చన్న సీఎం
- రాహుల్ గాంధీ ఆత్మతో నా ఆత్మ కలిసినందునే ముఖ్యమంత్రిని అయ్యానని వ్యాఖ్య
- కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ సాగుతోందన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్ జూలై 25(సిద్దిపేట పవర్):**



కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ లేఖ రాశారని, ఇది తనకు ఆస్కార్, నోబెల్ బహుమతి వంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అని కూడా అనవచ్చని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ కులగణన చేయలేదని, అందుకే రేర్ మోడల్ అనవచ్చని అభిప్రాయపడ్డారు.


ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్ని అభివృద్ధి, సంక్షేమ పనులు చేసినప్పటికీ, సోనియా గాంధీ రాసిన లేఖనే తనకు గొప్ప అని వ్యాఖ్యానించారు. మీది కాంగ్రెస్ పార్టీ కాకపోయినా ముఖ్యమంత్రి ఎలా అయ్యారని అందరూ అడుగుతున్నారని, అయితే రాహుల్ గాంధీ ఆత్మతో తన ఆత్మ కలిసిందని ఆయన వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ మనసులో అనుకున్న పనులను తాను చేయాలని సంకల్పించానని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన అనుకున్నవన్నీ తాను చేశానని, అందుకే ఇప్పుడు కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ జరుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ఏమైనా చెప్పారంటే అది తనకు బంగారు గీత అని స్పష్టం చేశారు.

# పెద్ద చీకోడులో ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 25 ప్రతినిధి**

దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చీకోడు గ్రామంలోని రైతు వేదిక వద్ద లోహిత్ సాయి హాస్పిటల్" సిద్దిపేట సౌజన్యంతో, తాజా మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ అవకాశాన్ని పెద్ద చీకోడు గ్రామ ప్రజలతో పాటుగా,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకున్నారు.ఈ శిబిరంలో గుండె దడ,ఛాతీ నొప్పి, గుండెల్లో మంట, బిపి,షుగర్, స్త్రీల సంబంధిత సమస్యలు,కిడ్నీలో రాళ్ళు, ఇతర కిడ్నీ సమస్యలు ,మోకాళ్ళ నొప్పులు,కీళ్ల నొప్పులు,కడుపు నొప్పి,కడుపులోమంట ఇలా అనేక రకాల సమస్యలకు ఉచితంగా రక్త పరీక్షలు,మూత్ర పరీక్షలు ,ఎముకల పరీక్షలు నిర్వహించి సుమారు 350,400 మంది ప్రజలకు ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యానిపుణులు డాక్టర్ భాస్కర్,వైద్యురాలు,వైద్య సిబ్బంది*, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ గంబీర్ పూర్.మాజీ సర్పంచ్ కరికే భాస్కర్ ఆరెపల్లి మాజీ సర్పంచ్ క్రిష్ణంరాజు గ్రామ ఉపసర్పంచ్ గ్రామ మాజీ పాలకవర్గం , పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్వీ సమావేశాన్ని విజయవంతం చేయండి..

- కాంగ్రెస్ చేస్తున్న మోసాలు అరికట్టాలి...
- భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం..
- బిఆర్ఎస్వీ అధ్యక్షులు రంజిత్ గౌడ్...
- సోషల్ మీడియా కన్వీనర్ జుబేర్ అహ్మద్...

మెదక్ (సిద్దిపేట పవర్ ) ప్రతినిధి తెలంగాణ భవన్ లో జరిగే బిఆర్ఎస్వీ ( భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం) సమావేశాన్ని విజయవంతం చేయండి. మెదక్ జిల్లా బిఆర్ఎస్వీ అధ్యక్షులు రంజిత్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ జుబర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సూచన మేరకు మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ నీటి హక్కుల కోసం జంగ్ సైన్ ముగిద్దాం,బనకచెర్ల ద్రోహాన్ని బద్దలు కొడదాం, ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకుందాం, గోదావరిలో తెలంగాణ వాటను కాపాడుకుందాం అనే కరపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో జరిగే బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగే బిఆర్ఎస్వీ (భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ) సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్వీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, హాజరయ్యి దిశ నిర్దేశాన్ని చేయనున్నారు అని తెలిపారు. మెదక్ జిల్లాలోని బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నాయకులందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అనేకమైన అమలు గాని హామీలను చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గమని , ఇంతవరకు స్కాలర్షిప్లు ఇవ్వలేదని, విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఇవ్వలేదని మండిపడ్డారు. విద్యార్థినీలకు స్కూటీలు ఇవ్వలేదని అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని తీవ్రమైన మోసం చేసినటువంటి మోసకారి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. అమలు కానీ 6 గ్యారంటీలకు 420 హామీలను తుంగలో తొక్కారు. మహిళలకు 2500, కల్యాణ లక్ష్మి తులం బంగారం ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ నాయకులు బద్రి. మల్లేశం, కసాపురం. కిరణ్,శ్రీను నాయక్, ఎంబిపూర్.మహేష్, వినయ్, శ్రవణ్,సంతోష్ గౌడ్, రంజిత్ నాయక్,నరేష్,రాజ్ కుమార్, పోతరాజు రాజు,సాయిబాబా, నవీన్,మధు తదిత




## హరీష్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరిక..

- శంకరంపేట ఆర్ మండలం మదూరు పిఎసిఎస్ చైర్మన్...
- అండగా నేనుంటా...
- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు...

మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి శంకరంపేట ఆర్ మండలం మదూరు పిఎసిఎస్ వైస్ చైర్మన్. బిమరి. యాదగిరి, డైరెక్టర్ లు విట్టల్ నాయక్,శ్రీశైలం శుక్రవారం నాడు మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులోని కోకాపేటలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు వారికి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు 6 గ్యారంటీలు ఇచ్చిందని,వాటి అమలులో విఫ్లమైందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు కైవసం చేసుకోవడానికి నాయకులు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో కష్టపడి పనిచేయాలని సూచించారు...

**మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలోనే ఇంత ప్రజావ్యతిరేకత మూట కట్టుకున్న ప్రభుత్వం ఎక్కడ లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పనిని కూడా కాంగ్రెస్ సర్కారు కొనసాగించకపోగా ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని విమర్శించారు. స్థానికల సంస్థల ఎన్నికల ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కెసిఆర్ హయంలో రైతుబంధు నాట్లప్పుడు పడేదని, కానీ ఇప్పుడు ఓట్లప్పుడు మాత్రమే పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని అందుకోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ చేరిక కార్యక్రమంలో శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు, మదుర్ పిఎసిఎస్ చైర్మన్ కొంసాని శ్రీనివాస్ రెడ్డి,మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, నాయకులు సుధాకర్, రమేష్



# సాహసోపేతమైన చర్య
# కుల గణన సర్వే దేశానికి ఆదర్శం

- దేశంలో మొట్టమొదటిగా తెలంగాణలో కులగణన సర్వే
- సీఎం రేవంత్‌రెడ్డి
- పార్లమెంటులో కులగణన పై బిల్లు కు పోరాటం తప్పదు
- ఢిల్లీ లో బీసీ కులగణన ప్రెసెంటేషన్ లో పాల్గొన్న సిద్దిపేట నియోజిక ఇంచార్జి పూజలు హరికృష్ణ

**సిద్దిపేట పవర్ హైదరాబాద్ జూలై 25**

దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రం కులగణనను విజయవంతంగా నిర్వహించి దేశానికే దిశానిర్దేశం చేసిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ అన్నారు. కులగణన చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డిది నిజంగా సాహసోపేతమైన చర్య అని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై పార్టీ పెద్దలతో చర్చించారు. అనంతరం సాయంత్రం ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఢిల్లీలో కులగణన సర్వే, బీసీ బిల్లులపై కాంగ్రెస్ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. శుక్రవారం జరిగిన తల్కతోరా స్టేడియంలో ఓబీసీ భాగిదారి న్యాయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లతో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఓబీసీ నాయకుల 42 శాతం ఇతర రాష్ట్రం ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర నాయకులకు దిశ నిర్దేశం చేశారు. తెలంగాణలో కులగణన సర్వే ఏవిధంగా చేపట్టిందో అదే విధంగా అన్ని రాష్ట్రాలలో కూడా సర్వే చేపట్టాలని సూచించారు. ఓబిసి నాయకులకు అండగా ఉంటానని పార్లమెంటులో నరేంద్ర మోడీ మెడలు వంచైన బిల్లును ప్రవేశపెడతామని భరోసా ఇచ్చారు.వెనుకబడిన వర్గాలు, ఎస్సీలు,



మైనారిటీల మధ్య ఐక్యతకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కుల గణనను ప్రోత్సహించిన లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని ప్రత్యేకంగా ప్రశంసించారు. కులగణన అంశాన్ని తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. అనంతరం తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బృందం ఆధ్వర్యంలో ఏఐసీసీ జాతీయ నాయకులు రాజ్ కుమార్ పటేల్ ను సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ శాలువాతో



## ప్రతీ ఒక్కరూ చేర్యాల అభివృద్ధి కొరకు పాటుపడాలి

**సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్**

**చేర్యాల, జూలై 25 (సిద్దిపేట పవర్ )** సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ చేర్యాల లో పర్యటించారు..ఈ సందర్భంగా ఆమె చేర్యాల లోని కుడి చెరువు ను సందర్శించి అక్కడ మొక్కలు నాటారు..తరువాత ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసుకొని, చేర్యాల మున్సిపల్ ఆఫీసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సఫాయి కార్మికులకు సన్మానం చేశారు..ఈ సందర్భంగా గరీమా అగర్వాల్ మాట్లాడుతూ చేర్యాల అభివృద్ధి లో ప్రతీ ఒక్క పౌరుడు సహకారం అందించాలని, ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిన కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు..



## ఎంఎల్ఏ కోట లో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడి ఇంటి భూమిపూజ

**నంగునూరు జూలై 25 (సిద్దిపేట పవర్)**

మాజీ మంత్రి సిద్దిపేట నియోజకవర్గ శాసనసభ్యుడు హరీష్ రావు కోట కింద మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో భాగంగా రాంపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకానికి లబ్ధిదారుడు ఎండి షాబాణ భర్త గఫూర్ యొక్క ఇంటి నిర్మాణం కోసం ఈరోజు ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి ,పి ఏ సి ఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాగుల సారయ్య, పంచాయతీ కార్యదర్శి సృజన కలిసి ఇంటినిర్మాణం కు ముగ్గుపొయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎనగందుల యాదగిరి, బొడిగే శ్రీనివాస్ గౌడ్, గోక రాంరెడ్డి,బొల్లు శ్రీశైలం, బిఆర్ఎస్ మక్దుంపూర్ మాజీ సర్పంచ్ చక్రపాణి, బిఆర్ఎస్ నాయకులు లాల్ బహదూర్ రెడ్డి, ఆకుబత్తిని రాము, మల్లారెడ్డి, బొల్లు తిరుపతి, లింగారెడ్డి, దేవర ఎల్లయ్య, మొటం శ్రీనివాస్, తాళ్లపల్లి మహేష్ గౌడ్,గోవింద





## ఆగస్టు 3న గజ్వేల్ లో దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సభ

- సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బనీ ఆంజనేయులు మాదిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి.
- ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ,ఎంఎస్పి, టిజిడిజేఏసీ పెన్షన్ పెంపుకై పోరాటం చేస్తుంది

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6వేలు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4 వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగష్టు 3న గజ్వేల్ దుబ్బాక నియోజకవర్గంల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహసభను నిర్వహిస్తున్నామని సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రం లోనీ మార్కెట్ యార్డ్ హాల్ లో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి, టిజీడిజెఏసి వివిధ అనుబంధ సంఘాలలో ఆధ్వర్యంలో మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బనీ ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కుమార్ మాదిగ సిద్దిపేట జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15 వేలు పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 3న గజ్వేల్, దుబ్బాక, నియోజకవర్గం చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని దానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు. కావున ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షులు బుడిగే మహేష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి సింధు, కుకునూరుపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కిషన్, జగదేవ్పూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోసాని పల్లి రాజు, రాయపోల్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అయ్యంగారి రవి, ఎంఎస్పి సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, టీజీడీజెఏసి జిల్లా కోశాధికారి గూడూరి బాబు, టీజీడీజెఏసి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముక్కపల్లి కనకరాజు, విహెచ్పిఎస్, టీజీడిజేఏసీ నాయకులు సత్తయ్య, గడ్డమీది లక్ష్మీ నరసయ్య, షాదుల్ మియా, దూలం కుమార్, ఉప్పలయ్య, దేవిక, చంద్రకళ, పద్మ, బాలమణి, మల్లయ్య, లక్ష్మారెడ్డి, నర్సింహులు, స్వామి, రాజు, సంతోష్, నరసింహు

## నర్మెట్ట స్పెషల్ ఆఫీసర్ ఎంఈవో పలు కార్యక్రమాల నిర్వహణ

**నంగునూరు జూలై 25 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఏంఈవో దేశిరెడ్డి ఆధ్వర్యం లో ఇందిరమ్మ ఇళ్లు ముగ్గుపోయడం జరిగింది అలాగే డంపింగ్ షెడ్, నర్సరీ విసిట్, ఫ్రైడే డ్రై డే నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, ఇందిరమ్మ

